# అబల

వీధిలో జంటలు జంటలుగా పోతున్న యువతీ యువకులను చూస్తూ నిలబడింది భానుమతి. వారి హాస్య సంభాషణలకు, ఆదరాప్యాయతలకు భానుమతి హృదయం తూట్లుపడుతోంది. మరొక జంట ఏదో విషయం మాట్లాడుకొంటూ నవ్వుకుంటూ పోతున్నారు. భానుమతి హృదయం ఆ సంఘటనతో ఆవేదనతో నిండిపోయింది. అప్రయత్నముగ ఆమె కంటి వెంట బాష్పములు కారజొచ్చాయ్!

"అమ్మా" అని ఏడుస్తూన్న చంటి బిడ్డ ఏడుపుకు ఆమె తేరుకొని గదిలోనికి పోయి ఏడుస్తున్న పాపను ఎత్తుకొని కన్నీరు మున్నీరుగా విలపింప సాగింది. అంతేగాని పసిపాప నూరకో బెట్టాలనెడి విషయం ఆ దుఃఖ సమయంలో ఆమెకు జ్ఞాపకం రాలేదు.

"అయ్యో! అదేమిటే? దాన్ని వూరుకో బెట్టకుండా పైగా నువ్వుకూడా ఏడుస్తున్నావు?" అంటూ ఆమె తల్లి - గదిలోనికి ప్రవేశించింది. భానుమతిని తేరిపార చూస్తూ. "ఎవరు చేసుకొన్న ఖర్మాని కెవరేం చేయగలరు? బావ చంద్రం కాళ్ళా వేళ్ళాబడి పెళ్ళాడతానంటే తృణీకరించి ఇప్పుడు చేసుకొన్న దానికి క్రుళ్ళి కుమిలి ఏం లాభం? ఊరుకో!" అంటూ ఆమె భానుమతి చేతిలోని పిల్లవాణ్ణి తీసి ఊరుకో బెట్ట జూసింది.

భానుమతి మనస్సు పరిపరి విధాల పోతోంది ఆడది - అబల అన్న సత్యం అక్షరాలా తన పక్షంలో నిజమయింది. తను ఏ పూర్వజన్మానో చేసుకొన్న పాపం తన్నీ విధంగా కట్టి కుడుపుతూంది.

భానుమతి మనస్సు గత స్మృతుల పునరుశ్చరణ చేయసాగింది...

× × ×

భానుమతి,-చంద్రం బావా మరదళ్ళు. చిన్ననాటి మంచి ఒకర్ని వదిలి ఇంకొకరు ఉండలేక పోయేవారు. తనకేపేసా అమ్మ తినమని ఇస్తే అది సగం బావచేతిలో వుంచకుండా వుండలేకపోయేది భానుమతి. అలాగే చంద్రం తన కిచ్చిన చిల్లర డబ్బులతో భానుమతికి రిబ్బనులు కొంటూ, తినే వస్తువులు కొని ఇస్తూండే వాడు. ఇద్దరూ ఒకరంటే ఒకరు ప్రాణం పెట్టేవారు. చిన్నప్పట్నుంచి ఇద్దరి అన్యోన్యతా జూచి పెద్దలు వారికి 'భార్యాభర్తల' నే బిరుదు తగిలించేశారు.

కాలచక్ర పరిభ్రమణంలో కొన్ని సంవత్సరాలు వెనక్కి మళ్ళాయ్ భానుమతి యుక్తవయసురాలయింది.



*

బాబూ మూవీస్ వారి

"తేనెమనసు"లో

సుకన్యా-సంధ్యారాణి.

*

రచన :
శ్రీ అత్తివిల్లి
బాలసుబ్రహ్మణ్యం,

మెట్రిక్యులేషన్ పాసయి పి. యు. సీ. లో చేరింది. మగవాళ్ళ కాలేజీలో. చంద్రం కూడా అప్పటికి బి. ఎస్. సి., కొచ్చేడు.

భానుమతి యుక్తవయస్క అయిన దగ్గఱనుండి ఇద్దరూ ఎప్పటిలో కలిసేందుకు ఆటంకముయింది. అయినా చంద్రం భానుమతి తనసొత్తే నన్న నమ్మకంతో ఉత్సాహంగా చదువుకొనసాగించ సాగాడు... కాని, పిచ్చి చంద్రం! భానుమతి మనస్సు అప్పటికే అన్యునిపై లగ్నమయిందని అతనికి తెలీదు...!

భానుమతి సహజముగా మంచి సౌందర్యవతి కావడము చేత అనేకమంది కాలేజి యువకులు ఆమెను వెంటాడ సాగారు. కాని భానుమతి తన మనస్సు బావపై లగ్నమయినందున వారి నెవరినీ లెఖచేయలేదు. గాని ఆమె తప్పని సరిగ విశ్వం వలలో పడక తప్పలేదు!

విశ్వం కూడా ఆ సంవత్సరమే కాలేజిలో పి. యు. సి. లో చేరాడు. మంచి స్ఫురద్రూపి. బాగా డబ్బున్న వారి పుత్రాడు కాబట్టి పూటకో జత బట్టలు తొడుక్కొంటూ అందర్నీ ఆకర్షిస్తూండేవాడు. అతని కళ్ళు భానుమతిమీద పడ్డాయి. అందరిలాగే అతను కూడ ఆమెను వెంటాడసాగాడు. కాని భానుమతి అతన్ని తేరి పారి అయినా చూడలేదు.

విశ్వం బాగా ఆలోచించి ఒక పన్నాగం పన్నేడు ఒకనాడు భానుమతి బీచ్ కెళ్తూండడము చూచి ఒక పర్స్ కొని అందులో కొంత చిల్లర, కాగితాలు పెట్టి ఎదురు చూడసాగాడు.

చీకటిపడే వేళకి భానుమతి గృహాభిముఖియై నడువ సాగింది. ఆమెను కొంతదూరం సాగనిచ్చి విశ్వం “ఏమండీ” అంటూ ఆమె వెనుక తగిలాడు.



*

విజయరాణి ఫిలింసువారి

“ముగ్గురమ్మాయిలు —

మూడు హత్యలు”

చిత్రంలో

రాజసులోచన.

*

భానుమతి వెనుదిరిగి చూసింది. విశ్వం తొట్రుపాటుతో, "సారీ! మీరు మీ పర్సు పారవేసుకున్నట్టున్నారు. ఇది మీదేనా?" అంటూ తను తెచ్చిన పర్సు నామెకు అందించాడు.

భానుమతి విశ్వం అందించిన పర్సును తేరిపార జూస్తూ, "థాంక్స్! ఇది నాదికాదులెండి! నేనసలు పర్సు తేనే లేదు. నా హేండ్ బాగ్ నా వద్దే వుంది," అంటూ పర్సును విశ్వానికందించి వెనుదిరిగి పోయింది.

విశ్వం హతాశుడయ్యాడు.

* * *

ఆ మర్నాడు విశ్వం కాలేజి కొస్తూనే క్రొత్తపథకం ఆలోచించేడు. చిలిపితనంగా కాక మంచితనంతో ఆమెను ఆకర్షిద్దామనుకొన్నాడు. అందుకని క్లాసులో లెక్చరరు చెప్పిన పాఠం శ్రద్ధగా వింటూ, డౌట్సు అడుగుతూ, ఎప్పుడూ వెనుక బెంచీలో కూర్చునేవాడు ముందుకొచ్చి కూర్చొంటూ—శ్రద్ధగా చదవసాగేడు. విశ్వం కృషి ఫలించింది, లెక్చరర్లందఱూ విశ్వంయొక్క మార్పునకు ఆనందించేరు. కెమిస్ట్రీలో జరిగిన క్లాసు పరీక్షలో విశ్వానికి ఫస్ట్ మార్కు వచ్చింది. లెక్చరరు విశ్వాన్ని చాలా బాగా రాశావని అభినందించారు.

మర్నాడు విశ్వం భానుమతి ఇంటివైపునుండి పోతుంటే భానుమతి విశ్వాన్నిలోని కాహ్వానించింది. విశ్వం థాంక్స్ చెబుతూ ఆమెచూపిన కుర్చీలో కూర్చున్నాడు. భానుమతికూడా విశ్వం కెదురుగా నున్న కుర్చీలో కూర్చొంటూ "క్షమించండి, విశ్వంగారూ! మిమ్మల్ని తక్కిన వాళ్లలాంటి వాళ్ళేయని తలచాను. కాని నిన్నతో అది వమ్మయింది. నిజానికి కెమిస్ట్రీ నాకేమీ బోధే పడడములేదు. అంతా అయోమయంగా వుంది. మీరు నాకు కాస్త కెమిస్ట్రీ బోధపరుస్తారా? అభ్యంతము లేకపోతేనే చెప్పండి!" అంది.

విశ్వం, 'దానికేముంది లెండీ! నాకూ మీకు బోధపరచడమువల్ల సబ్జెక్ట్ ఈజీ అవుతుందిగా!' అంటూ ఆమెకు కెమిస్ట్రీలో బోధపడని అంశాన్ని విపులీకరించాడు.

ఈ విధంగా ప్రారంభమయింది. భానుమతీ విశ్వముల ప్రణయగాధ !...

× × ×

క్రమంగా భానుమతికి విశ్వం తోడిదే లోకమయింది. విశ్వాన్ని చూడకుండా ఒక రోజుకూడ గడపలేని స్థితికి వచ్చింది. విశ్వంకూడ భానుమతిని అమితంగా ఆకర్షిస్తూ తన ప్రేమాను రాగాలతో ఆమెను వశపరచుకొన్నాడు.

అప్పుడే తలంటుకొన్న జుత్తును గాలికి ఆరవేసుకొంటుంది భానుమతి. ఆమె ఆలోచనలన్నీ విశ్వం గురించే ! తలుపు చప్పుడయింది. "రావచ్చా," అన్న కంఠస్వరం విన్పించింది.

'ఎవరు? చంద్రం బావా? రా బావా! ఏమిటీ మధ్య కనబడడమే మానివేశావు? మమ్మల్ని మరచిపోయినట్టున్నావు', అంటూ చిలిపిగా చంద్రాన్ని లోనికాహ్వానించింది.

'భోజనమేనా మరచిపోతానుగాని మిమ్మల్ని మరచిపోతానా, భానూ! ముఖ్యంగా నిన్ను!' అంటూ లోనికి ప్రవేశించాడు చంద్రం.

భానుమతి ఎర్రగా అతని వైపు చూసింది. చంద్రం రెప్ప వేయకుండా ఆమెనే చూస్తున్నాడు. మిసమిసలాడే యవ్వనంతో, ఆకర్షణీయమైన నేత్రాలతో, ముచ్చటైన నాసికతో-ఈ చందన బొమ్మ తన చిన్ననాటిభాను! ఇప్పుడు తనకు కాబోయే శ్రీమతి!!!

చంద్రంలో ఏదో సంచలనం కలిగింది. తన భార్యన్న భావంతో అతడు ఉద్రిక్తుడయ్యాడు. భానుమతిని సమీపించి ఆమెను రెండుచేతులతో పట్టుకొన్నాడు.

'భానూ!' అంటూ ప్రేమగా ఆమెను లావించబోయాడు.

'చెళ్' మంది చెంప. ఎర్రబడ్డ బుగ్గని తడుముకుంటూ లోకంలోకి వచ్చాడు చంద్రం.

భానుమతి నిప్పులు కక్కుతోంది.

'క్షమించు, భానూ! ఏలాగునైనా నా కాబోయే భార్యవు కదా అనే వుద్రేకంతో అలా ప్రవర్తించాను. చాలా బాధ పడుతున్నాను,' అన్నాడు...చంద్రం, ముఖం వంచుకొని.

'ఊఁ! బాధట, బాధ!! ఎప్పుడో అజ్ఞానంలో ఇద్దరము కలసి ఆడుకుంటే అది నెపం పెట్టుకొని ఇప్పుడు నన్ను భార్యననే భావంతో చూడడము...బావా! ఆ ఆశలు పెట్టుకు! నేనేమీ నీ భార్యను కాను!' అన్నది భానుమతి కోపోద్రేకంతో.

'కాని, ఇవాళ కాకపోతే రేపైనా భార్యవేగదా?...'

'అని నీకెవరుచెప్పారు. నేను చెప్తున్నాను విను. నేను పెళ్ళి చేసుకోబోయేది విశ్వాన్ని. నా క్లాస్ మేట్ ని. అది మేమేనాడో నిర్ణయించుకున్నాము,' అన్నది భాను నిశ్చయంగా.

'ఆఁ' అదిరి పడ్డాడు చంద్రం. 'భానూ! నీ వంటున్నది నిజమేనా?'

'లేకపోతే నీతో పరాచికాలాడుతా ననుకొంటున్నావా? లేక వ్రాసి ఇమ్మంటావా?' భానుమతి నేత్రాలు రుణిమను దాల్చాయి. అధరాలు కోపంతో కంపించసాగాయి.

'ఆలోచించు భానూ!' అన్నాడు చంద్రం నిరుత్తరుడై.

'ఆలోచించడము కాదు, ఇదే నా తుది నిర్ణయం!' చంద్రం అవ్యక్తమైన బాధతో వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

భానుమతి హృదయం విశ్వం గురించి ఆలోచిస్తోంది.

× × ×

హనుమంతురావుగారు అప్పుడే కాఫీ తాగి సాయంకాలం షికారు కెళ్ళడానికి సిద్ధంగా వున్నారు. ఆ సమయంలో చంద్రం వచ్చి ఆయన చేతికి ఒక కవరును అందించాడు.

హనుమంతరావుగారు కవరులోంచి బైటకు ఒక శుభలేఖని తీశారు. 'ఎవరిది రా ఇది?' అంటూ. అంతే! ఒక్కమారు నిర్ఘాంతపోయారు మళ్ళా కళ్ళజోడు సవరించుకొని 'చి॥ చంద్రానికి చి॥ సౌ॥ లలితనిచ్చి' అన్న వాక్యాన్ని మరొకమారు చదివారు.

'ఏమిట్రా ఇది? అకస్మాత్తుగ యిలా తల బెట్టావు. అయినా మా భానుని చేసుకుంటానంటుండివి కదా?' అన్నారు హనుమంతరావుగారు, ఆశ్చర్యబోతూ.

'క్షమించు, మామయ్యా! లలిత నా క్లాస్‌మేటు, బీదకుటుంబములో పుట్టినది. నన్నే దైవముగా ఎంచి ప్రేమిస్తోంది. ఆమెను వివాహమాడడం నా ధర్మం. నేనుకూడా ఈ సంవత్సరం తర్వాత మరి చదువను. B.ED, ట్రయినింగ్‌కి పోతాను. ఇక భాను విషయమంటావా! అది నన్ను నిరాకరించింది. తన క్లాస్‌మేట్ విశ్వాన్ని ప్రేమించిందట. అతన్నే వివాహమాడ్తుండట కూడా!' చంద్రం చెప్పక చెప్పాడు.

హనుమంతరావుగారు తనకు తెలియకుండా ఇన్ని విషయాలు జరుగుతున్నందుకు ఆశ్చర్యపోతున్నారు. చంద్రమేమిటి లలిత నెవరినో పెళ్ళాడడమేమిటి? చిన్ననాటి నుండి భాను చంద్రం భార్యాభర్తలనే దృష్టితో తనుంటున్నాడు. విషయాలు మాత్రం చేతులు దాటిపోయాయి. అయినా యీ కాలం పిల్లలు ఇంతే!

'అయినా దాన్ని అడిగేవు కాదట్రా, వెర్రినాగమ్మ! దానికేం తెలుసు. ఏదో వయసులో వుంది కాబట్టి 'ప్రేమ ప్రేమ' అంటూ పిచ్చిలో పడి పోయింది. నువ్వు చెప్పినట్లు చెప్తే వినదట్రా?'

'అన్నీ అయాయి మామయ్యా! అయినా ఇష్టంలేని వారి నెంతకని బ్రతిమాలడం? మీ రందరూ మాత్రం చేతులు మీదుగా యీ వివాహం జరిపిస్తారని ఆశిస్తున్నాను. భానుని కూడా త్వరలో పెళ్ళి కూతుర్ని చెయ్యండి,' అంటూ చంద్రం వెనుదిరిగాడు.

హనుమంతరావుగారు శూన్యంలోకి జూస్తున్నారు.

* * *

ఆకాశంలో పక్షులు గోలగా పోతున్నాయి. సముద్రుడు కెరటాలతో వువ్వెత్తున లేచి పడ్తున్నాడు. బీచ్ దగ్గఱ ఏమంత కోలాహలంగా చీకటి పడ్తుండడము చేత అందరూ ఎవరిళ్ళకు వారు పోతున్నారు. కాని బీచ్‌కి సమీపంలోనున్న నిర్జనప్రదేశంలో రెండు ప్రేమ పక్షులు గుసగుస లాడుతుంటున్నాయి. వారెవరో కాదు-విశ్వం, భానుమతి.

భానుమతి వడిలో తల పెట్టుకొని పడుకొని ఆమె కళ్ళలోకి జూస్తున్నాడు విశ్వం. భానుమతి ఆప్యాయంగా అతని జుత్తును దువ్వుతోంది.

'విశ్వం' అన్నది భానుమతి. 'ఏమిట'న్నట్టు చూశాడు విశ్వం ఆమె కళ్లలోకి.

'మన పెళ్లెప్పుడు?' అడిగింది భానుమతి.

'దానికేం తొందరొచ్చింది, భానూ! పరీక్షలవగానే చేసుకుందాము,' అన్నాడు.

భానుమతి ఆనందంతో అతని ముఖంలోకి చూస్తోంది.

క్రమంగా ఆ ప్రదేశాన్నంతటా చీకటి యావరించింది.

× × ×

'భానూ! ఇలా రామ్మా!'

అప్పుడే వీధిలోంచి వస్తూన్న భానుమతిని పిలిచారు హనుమంతరావుగారు.

'ఏమిటి నాన్నా?' అన్నది భానుమతి, తండ్రిని సమీపిస్తూ.

'పదమ్మా! ఆ గదిలోకి వెళ్ళి మాట్లాడుకుందాము.' కుర్చీలో కూర్చున్నారు.

'చూడమ్మా! చంద్రం అంతా చెప్పాడు! అతన్ని తృణీకరించావట! అతనికన్నా విశ్వం యోగ్యుడని నీ అభిప్రాయమయితే ఏమి బాధలేదు. కాని అతను నమ్మకస్తుడేనా? మరేం లేదు! ఒకసారి కాలు జారామంటే మన పని అధఃపతనమేనమ్మా! ముఖ్యంగా ఆడదానివి! నీ భవిష్యత్తంతా నాశనమౌతుంది!'' అన్నారు, హనుమంతరావుగారు బాధగా.

భానుమతి కళ్ల వెంట నీళ్లు కారుస్తూ, 'అతడు నమ్మకస్థుడే నాన్నా! మేమిద్దరం ఒకరి హృదయాలొకరికి ఇచ్చి పుచ్చుకున్నాం నాన్నా! పరీక్ష లవగానే వాళ్ళ తలిదండ్రుల్ని ఒప్పించి నన్ను వివాహమాడ్తానన్నాడు,' అన్నది.

+ + +

వారం రోజులైంది, కాలేజీకి రావడము లేదు విశ్వం. భానుమతి కలడిల్లిపోతోంది. ఆతని రూము మేటు నడుగుతే ఊరి కెళ్ళాడని చెప్పాడు.

రెండురోజులకి పోస్టులో ఒక ఉత్తరము వచ్చింది భానుమతికి.

'భానూ!

అనుకోకుండా మా ఫాదర్‌కి సీరియస్‌గా వుంటే ఈ వూరు వదిలి వెళ్లక తప్పింది కాదు. కాని మా తండ్రి అవసాన దశలో వున్నారు. 'విశ్వం, నీ వివాహం చూసి ప్రాణాలొదుల్తా'నన్నాడు. నా మేనమామ కూతురు జయ పెళ్లికూతురుగా సిద్ధంగా వుంది. నీ విషయం చెప్పడానికన్నా అవకాశం లేదు. క్షమిస్తావు కదూ!

—విశ్వం!

భానుమతి హృదయం బ్రద్దలైంది. కళ్ళు తిరిగి పోసాగాయి. ఆపాద మస్తకం కంపించసాగింది. గర్భస్థ శిశువు వెక్కిరించింది. నిస్సహాయతతో, నిరుత్తరయై నేలపోయింది భానుమతి.

'భానూ!' అంటూ ఆమెను తల్లీ, తండ్రి పట్టుకొన్నారు.

× × ×

భానుమతి కళ్ళు వర్షాన్ని కురిపిస్తున్నాయి. తన పాపం తన్నే కట్టి కుడుపుతోందని ఆమె నిరంతరము దుఃఖమానసయై వుంటోంది.

ఏం చేస్తుంది-పాపం! ఆమె 'అబల!'

(1[illegible]వ పేజీ తరువాయి)

భావనాలోకంలోనున్న కుమార్ జవాబివ్వలేదు.

వాణి రేడియో ఆన్ చేసింది. కుమార్ ఆలోచనలకి అంతరాయం కలిగింది. అయినా వాణి అందంలోని, ఆమె కంఠంలోని, ఆమె చలనంలోని ఏదో ఆకర్షణ ఆతని గొంతు నొత్తనిచ్చిందికాదు. ఆ డిస్టర్బెన్స్‌ని సహించగలిగాడు.

ఆలోచనాతరంగాల్లో మునిగి ఎప్పుడు నిద్రపోయాడో తెలీదు. లైటు అలాగే వెలుగుతుంది. రేడియో ఆఫ్ చేసివుంది. తను కుర్చీలో అలాగా కూర్చునట్లే వుండి, కళ్ళు మూసుకుని దీర్ఘాలోచన చేస్తున్నట్లే వుండి నిద్రపోయాడన్నమాట! లోపలినుంచి చిన్నమ్మాయి పద్మ ఏడుపు వినిపిస్తుంది.

కుమార్ లోనికి వెళ్ళాడు. పద్మ నిల్చుని కళ్ళు నలుపుకుంటూ ఏడుస్తుంది. పద్మ ముందు కూర్చుని వాణి చూపుడు వేలుతో బెదిరిస్తూ గట్టిగా పద్మని గదమాయిస్తుంది!

'వాణీ! మరీ అంత గట్టిగా గదమాయిస్తే అది జ్వరం పెట్టుకోదూ! ఎందుకంత కోపం!' అన్నాడు కుమార్.

'కోపము రాదూ! నిద్రపొమ్మంటే తను నిద్రపోదు! నన్ను నిద్రపోనియ్యదు! ఒకటే అల్లరి!' విసుగుదల, అసహనంతో కాస్త కోపంగానే అరచింది వాణి!

ఒక్కసారిగా కుమార్‌కి వచ్చింది కోపం!

'ఏంటా అరుపులు! కాస్త నెమ్మదిగా చెప్పు!' అని గట్టిగా అరిచాడు కుమార్!

'మీ అరుపులు తగ్గించండి! ఇరుగుపొరుగువాళ్ళ నిద్ర పాడవకపోతే చాలు! నాకెలా అయినా పర్వాలేదు ఉదయంనుంచి సాయంత్రంవరకు ఇంటిపనులు-పిల్లలతో సరిపోతుంది. ఇక రాత్రికూడ ఇలా పిల్లలతో వేగుతూ వుంటాను.

'మీకేం! ఇంట్లోనుండి బయటపడ్డారంటే అంతా మర్చిపోతారు! నెలలతరబడి బయటకి కదలకుండా వీళ్ళతో వేగేదానిని నేనేగా!' కసిగా ఏడుస్తున్నట్లు అంది వాణి.

కుమార్ కాస్త చల్లబడ్డాడు.

'వాణీ! నేను మాత్రం బయట షికార్లు చేస్తున్నానా! ఆఫీస్ అయ్యాక సినిమాలకి వెళ్ళటంకూడ మానేసి, ఏదయినా Over Work చేసి ఎక్కువసంపాదన చేయటానికి ప్రయత్నిస్తున్నా? ఈ నిర్విరామ సాహిత్య కృషి అందుకేగా...'

వాణి పైట చెంగుతో కళ్ళుతుడుచుకో సాగింది. కుమార్‌కి ఏమిజవాబు చెప్పాలో అర్థం కాలేదు.

మాట్లాడకుండా కుమార్ పద్మని తీసుకుని తనగదిలోనికి వచ్చేశాడు. బెడ్ మీద పద్మని పడుకోపెట్టాడు. బిక్కమొఖం వేసుకున్న ఆ పిల్ల నెమ్మదిగా కళ్లు మూసుకుంది.

కుర్చీలో కూర్చుని పేపర్ పేడ్ కలం చేతిలోకి తీసుకున్నాడు. కిటికీలోంచి కనిపిస్తున్న శరచ్ఛంద్రుడిమీద నల్లని కారుమేఘాలు ఆవరించాయి. హెడ్డింగ్ చదివి 'అప్సర' అని వుంది. ఆ పక్కని మూడు చుక్కలు పెట్టాడు. కాసేపు ఆగాడు. ఆలోచించి 'అప్సరప... భార్య' అని రాసి హెడ్డింగ్ పూర్తి చేశాడు. కథ రాయటం ప్రారంభించాడు. ఇలాంటి రసాభాసంలో కథ పూర్తయ్యే దెప్పుడో వందరూయిల సంపాద నెప్పుడో!